రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, జూన్ 15, ప్రభాతవార్త:** రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్-చర్లపల్లి రైల్వేస్టేషన్ల మధ్య రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడని సమాచారం రావడంతో సికింద్రాబాద్ నుంచి జీఆర్‌పీ పోలీసులు చేరుకొని పరిశీలించారు. యంనంపేట్ సమీపంలో రైలు ట్రాక్‌పై 25 నుంచి 30 సంవత్సరాల వయస్సు కల్గిన గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందారని పోలీసులు తెలిపారు. మృతదేహం వద్ద ఏలాంటి ఆధారాలు లభించలేదని మృతుడు గులాబి, నీలి రంగు గళ్ల చొక్కా, ఆకు పచ్చ రంగు ట్రాక్‌ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతుని రెండు కాళ్లు తెగిపడ్డాయని, తలకు తీవ్ర గాయం అయ్యిందని, మృతదేహం చూస్తే ఆత్మహత్య చేపుకున్నట్లుగా ఉందని తెలిపారు. ఈమేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని, మృతునికి సంబంధించి ఆచూకీ తెలిపిన వారు సికింద్రాబాద్ జీఆర్‌పీ 8712658581, 9666280808 నంబర్లకు సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

## వాణిజ్య భవనాల పన్నుల పెంపును విరమించుకోవాలి
### కమిషనర్‌కు బిజెపి నాయకుల వినతి

**ఘట్‌కేసర్, జూన్ 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో వాణిజ్య భవనాలకు పన్నుల పెంపుదల ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని బిజెపి నాయకులు మున్సిపల్ కమీషనర్ సాబేర్‌అలీని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మున్సిపల్ కార్యాలయం ముందు కమీషనర్‌ను కలిసి వినతిపత్ర ం అందజేశారు. ప్రస్తుతం వసూలు చేస్తున్న పన్నులను పెంచాలనే తీర్మాణాన్ని విరమించుకోవాలని వారు కోరారు. పన్నుల పెంపుతో ప్రజలపై అదనపు భారం పడుతుందని దీనిపై పునరాలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, నాయకులు చుక్కల రవిశంకర్, పడిగెం వీరేశ ం, అంకం చంద్రకాంత్‌యాదవ్, బండ్లగూడెం కిషోర్‌గౌడ్, లంబ పవన్, పల్లె శివ, మదుసూధన్‌రెడ్డి, బీగూడెం పాండుగౌడ్, పల్లె అంజనేయులు, పవన్‌దేవ్‌గౌడ్, నరసింహ్మారెడ్డి, జ్ఞానేశ్వర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

## ప్రజలవద్దకే పాలన
### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, జూన్ 15, ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వంలో ప్రజలవద్దకే పాలన ఉంటుందని.. త్వరలో ప్రజాభవన్‌లో ప్రతి బుధవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని నియోజక వర్గ పరిధిలోని అన్ని శాఖల అధికారులు ఆందుబాటులో ఉంటారని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. శనివారం ప్రజాభవన్‌లో 92 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామని తెలిపారు. త్వరలో ప్రతి బుధవారం ప్రజాభవన్‌లో ప్రజావాణీ కార్యక్రమం ప్రారంభిస్తామని అన్నిశాఖల అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా ఈ కార్యక్రమం ద్వార తమ దృష్టికి తీసుకవస్తే వాటిని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడానికి కృషి చెస్తామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పిటిసి మహిపాల్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, ఆదిభట్ల మున్సిపాలిటీ ఛైర్మెర్ మర్రి నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైస్ ఛైర్‌పర్సన్ బర్ల మంగ, అధికారులు, పార్టీ శ్రేణులు, తదితరులున్నారు.

## విద్యార్థి ఆత్మహత్య

**ఇబ్రహీంపట్నం, జూన్ 15, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేటు హాస్టల్లో ఉంటూ ఓ విద్యార్థి బెడ్‌షీట్‌తో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇబ్రహీంపట్నం ఎస్ఐ మైబెల్లి తెలిపిన వివరాల ప్రకారం..ఖమ్మ జిల్లా, ఆరుపాలెం మండలం, మామునూరు గ్రామానికి చెందిన సంగెపు నరేంద్ర (27) ఇబ్రహీంపట్నంలో ఎస్వీ బాయస్ హాస్టల్లో ఉంటూ స్థానిక గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ నాల్గొవ సంత్సరం చదువుతూ.. ఆదిభట్లలోని ఎయిరో స్పెస్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి 11:30గంటల సమయంలో విదార్థి హాస్టల్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకొని హత్మహత్య చేసుకున్నాడు. హాస్టల్ యజమాని వేణు చూసి వెంటనే మృతుడి తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. మృతదేహాన్ని పొస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం సివిల్ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అడిషనల్ కలెక్టర్ రాహుల్ శర్మ బదిలీ
### నూతన కలెక్టర్ గా ప్రతీక్ జైన్

**వికారాబాద్, జూన్ 15, ప్రభాత వార్త:** జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదన పు కలెక్టర్ రాహుల్ శర్మలను బదిలీ చేస్తున్నట్లు శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వికారా బాద్ జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న సి.నారా యణరెడ్డి నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా బదిలీ కాగా, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ జయశంకర్ భూపాల పల్లి జిల్లా కలెక్టర్ గా పదోన్నతి పై బదిలీ అయ్యారు. వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా భద్రాచలం ఐటీడీఏ పీఓ గా పని చేస్తున్న ప్రతీక్ జైన్ బదిలీ పై రానున్నారు. త్వరలోనే పదవీ బాద్యతలు స్వీకరించనున్న ట్లు ఉన్నతాధికారులు తెలిపారు.



వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్ ప్రతీక్ జైన్

## మీ సేవలు ప్రజలకు ఎంతో అవసరం
### - డిప్యూటీ సిఎంను కలిసిన ఎమ్మెల్యే శంకర్



డిప్యూటీ సిఎంను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, జూన్ 15, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా శనివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ నేతలు బాబర్‌ఖాన్ పలువురు హైదరాబాద్‌లోని ఆయన ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీప్యూటీ సీఎంకు శాలువలు కప్పి, పుష్పగూచ్ఛం అందజేసి శుభాకంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎంతో మంచి మనిషి అని ఆయన సేవలు రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరమని ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డబ్బుల కోసమే మేనమామ హత్య

### ముగ్గురు నిందితులు అరెస్ట్ : చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి వెల్లడి

**చేవెళ్ల జూన్ 15, ప్రభాతవార్త** డబ్బుల కోసం మేన మామను అల్లుడు హత్య చేసిన ముగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో హత్యకు సంబదించిన వివరాలను చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి వెల్లడించారు. తంగడ్‌పల్లి గ్రామానికి చేందిన రుల్లా ఖాన్(58) భార్య పిల్లలతో కలిసి బతుకు దెరువు కోసం గత 15 సంవత్సరాల క్రితం నగరంలోని మలక్‌పేట్ ఉంటున్నారు. మృతుడు రుల్లా ఖాన్ అప్పుడప్పుడు స్వంత గ్రామానికి వచ్చి పోలం పనులను చూసుకుంటుండేవారని తెలిపారు. గత కొన్ని రోజులుగా అల్లుడు ఖాజా పాషా మెనమామలను వారికిగల భూమిలో నుండి కొంత భూమిని మాకు ఇవ్వాలని అడుగాడు. ఖాజాపాషా గ్రామ సర్పంచ్ సమక్ష్యంలో భూమి ఇవ్వాలని పంచాయతీ పెట్టారు. గత ఎనిమిది నెలల క్రితం పెద్దల సమక్ష్యంలో భూమికి బదులు 14 లక్షల రూపాయలను ఇచ్చేందుకు పెద్దమామ అన్వర్‌ఖాన్ తన వంతుగా ఒప్పుకున్నాడు. చిన్న మామ రుల్లాఖాన్ భూమిని, డబ్బుని ఇవ్వాలని ఖాజాపాషా అడుగుతుండే వాడని తెలిపారు. భూమిని కాని నగదును ఇచ్చేందుకు కాలయాపన చేస్తు వచ్చాడు. రెండు మూడు లక్షల రూపాయలను ఇస్తానని చేప్తూ మృతుడు రుల్లాఖాన్ అల్లుడు ఖాజాపాషాను పలు బుతులు తిడుతుండేవాడు. ఇందుకు ఖాజాపాషా మేనమామపై కక్ష పెంచుకున్నాడు. గత 15 రోజుల క్రితం తంగడ్‌పల్లి గ్రామానికి వచ్చిన మేనమామ రుల్లా ఖాన్ గ్రామంలోనే ఉంటున్నాడని తెలుసుకుని, ఈ నెల 13వ తేదిన రాత్రి ఖాజాపాషా అతని స్నేహితులతో రాత్రి 11 గంటలకు తంగడ్‌పల్లి గ్రామానికి స్కూటి నంబర్ ఎపి12జి1742పై వచ్చారు. ఖాజాపాషా మృతుని ఇంటికి వెళ్లిగా రుల్లాఖాన్ మెల్కోని ఉన్నాడు. భూమి కోసం మాట్లాడుదామని ఇప్పుడు ఎందుకు పోద్దున మాట్లాడుదామని మృతుడు పడుకున్నాడు. గురువారం తెల్లవారు జామున రెండు గంటలకు ఖాజాపాషా తనతో వచ్చిన స్నేహితుల సహాయంతో రుల్లాఖాన్‌కు కడుపులో రెండు కత్తి పోట్లతో పోచిచాడు. మృతుడు అరుస్తుండగా అతని స్నేహితులు నోరు ముస్తుండగా రుల్లా ఖాన్ ఎక్కడ అరుస్తాడోనని కడుపుపై విచక్షణరహితంగా పోడువడంతో మంచానికి గొడకు మధ్యలో గల ఖాళీ స్దలంలో బోర్ల పడి చనిపోయాడు. హత్య చేసిన ఖాజాపాషాతో పాటు అతని స్నేహితులు ముస్తఫా, అఫ్సర్‌లను శనివారం అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తలరించారు. హత్య కేసును 24 గంటల్లో చేధించిన సిఐ లక్ష్మారెడ్డి, ఎస్ఐ ప్రదీప్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ క్రిష్ణారెడ్డి, కానిస్టేబుల్ రవికుమార్, నరేష్, సురేష్‌లను రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్, చేవెళ్ల ఎసిపి కిషన్‌లు అభినందించారు.



హత్య వివరాలు వెల్లడిస్తున్న చేవెళ్ల పోలీసులు

## చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో షార్ట్ సర్క్యూట్

**భయంతో పరుగులు తీసిన రోగులు**
**తప్పిన ప్రమాదం ఊపిరి పీల్చుకున్న వైద్యులు**

**చేవెళ్ల జూన్ 15, ప్రభాతవార్త** చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో షార్ట్ సర్క్యూట్‌తో పేను ప్రమాదం తప్పింది. అసుపత్రిలోని గదిలో కరెంట్ వైర్ల బోర్డులో మంటలు రావడంతో గదిలోని పేపర్‌లు, బట్టలు అంటుకున్నాయి. ఆసుపత్రిలో మంటలు రావడంతో రోగులు భయంతో బయటకి పరుగులు తీశారు. అసుపత్రిలో ఒక్కసారిగా మంటల రావడంతో ఒక్క సారిగా రోగులు భయాం దోళనలకు గురయ్యారు. భయంతో రోగులతో పాటు బందువులు కూడ భయటకు వెళ్లి ప్రణాలను కాపాడుతున్నారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు. విద్యుత్ లైన్‌మెన్ పుల్లయ్యతో పాటు విద్యుత్ సిబ్బంది వచ్చి విద్యుత్ లైన్ నిలుపుచేసి విద్యుత్‌ను పునరుద్దరించారు. షార్ట్‌సర్క్యుట్‌తో ఏలాంటి ప్రమాదం జరుగకపోవడంతో వైద్యులు ఊపిరిపిల్చుకున్నారు. ఆసుపత్రి నిర్వహణ సరిగ్గాలేకపోవడం తోనే షార్ట్ సర్క్యుట్ జరిగినట్లు తెలిసింది.

## రావల్‌కోల్‌లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలి

**మేడ్చల్, జూన్ 15, ప్రభాతవార్త :** రావల్‌కోల్‌లో కోట్లలో విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురైన కాపాడే వారే లేరని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ మండలం లోని రావల్‌కోల్ గ్రామంలోని సర్వే నెంబర్ 642, 643తో పాటు సహజాది గూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 9 లో గల మొత్తం 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది రియర్టర్లు కబ్జా చేశారని ఆరు నెలల క్రితమే మేడ్చల్ తహసీ ల్దార్‌కు గ్రామానికి చెందిన వైస్ ఎంపిపి వెంకటేష్ ఫిర్యాదు చేశాడు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూమికి కబ్జాదారులు ప్రహరిగోడ నిర్మించి ఆ స్థలంలో ప్లాట్లు చేసి విక్రహించారని వైస్ ఎంపిపితో పాటు గ్రామస్తులు ఆరోపించారు. కోట్ల విలువ గల ఈ భూమిలో ఇండ్ల నిర్మాణాలు కూడ కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వంత స్థలాల్లో తల దాచుకోవడానికి అనుమతి లేకుండా ఎలాంటి ఇండ్లు నిర్మించకుండా అడ్డుకుంటున్న అధికారులు కోట్ల విలువ గల ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసినా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేమిటని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా అక్కడ ఇంటి నిర్మాణాలు కూడ వెలుస్తున్నాయని, ఉన్నోడు అక్రమంగా ఏది చేసినా ఒప్పేననే విదంగా అధికారులు వ్యవహరించడం సరికాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్‌కు విన్నవించినా స్పందన లేదని, ఉన్నతాధికారులు స్పందించి ఇప్పటికైనా స్పందించాలని, కలెక్టర్ దృష్టి సారించి కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కా పాడి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.





## జాతీయ నులిపురుగుల నివారణ సదస్సు విజయవంతం
### 12నెలల నుంచి 19 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించాలి

**మొయినాబాద్, జూన్16, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండల కేంద్రం లోని పాఠశాలల్లో ఇంటర్మీడియట్ కళాశాలలో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అంగన్‌వాడీ టీచర్లలకు మరియు ఆరోగ్య కార్య కర్తలకు జాతీయ నూలిపురుగుల నివారణోత్సవ అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు దామోదర్ మెడికల్ ఆఫీసర్ శ్రీమతి వాణి ఎంఎల్ వైద్యులు ఎంపిడివో సంధ్య ఎంఈవో వెంకటయ్య తదితరులు హాజరై తగిన జాగ్రత్తలను కార్యక్రమాలను తెలియజేయడం జరిగింది. 12 నెలల నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు ఆరు సంవత్సరాల 19 సంవత్సరాల పిల్లలకు పాఠశాలలు మరియు కళాశాలలో జూన్ 25 వ తేదీన తప్పనిసరిగా ఆల్బెండజోన్ మాత్రలు సేవించే విధంగా వారి ఉద్దేశించి మాట్లాడారు. మందులన్నీ రెండు రోజుల్లో సంబంధిత పాంాలలకు ఆరోగ్యకార్యకర్తల ద్వారా అందించే ఏర్పాటు చేస్తారని తెలియజేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా చేవెళ్ల ఆసుపత్రిలో పిల్లల వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన ఉపాధ్యాయులు ఆరోగ్యసిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

## నిరుద్యోగులకు ఉపాధి కల్పన : ఎంపిపి

**ఘట్‌కేసర్, జూన్ 15, ప్రభాతవార్త:** యువత సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాలులో శనివారం హైదరాబాద్ టీంలీజ్, వరుణ్ మోటార్స్ సంస్థ ద్వారా నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉద్యోగ అర్హత సాధించిన యువతీ, యువకులకు జాయినింగ్ పత్రాలను ఎంపిపి సుదర్శణ్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. నిరుద్యోగులకు తగిన శిక్షణ ఇచ్చి ఉద్యోగాలను కల్పిస్తున్నామని యువత ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సమయం వృదా చేసుకోకుండా ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపిపి సూచించారు.

## ప్రజా పాలన సేవా కేంద్రాలు ప్రారంభం

**కొడంగల్, జూన్ 15ప్రభాతవార్త** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కారా ్యలయాల చుట్టూ తిరుగకకుండా ఉండేందుకు గాను ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా ధరఖాస్తుదారులకు సలహాలు, సూచనలు ఇవ్వడమే కాకుండా ఏదైనా పథకం రాని పక్షంలో సరిచేయడం, అర్హులైన వారిని పథకంలో చేర్చడం జరుగుతుందన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ సూచించారు.

## ఘట్‌కేసర్‌లో వాణిజ్య భవనాలకు పన్ను పెంపు
### అభివృద్ధి పనులకు కౌన్సిల్ తీర్మాణం ఆమోదం

**ఘట్‌కేసర్, జూన్ 15, ప్రభాతవార్త:** ప్రజలపై పన్నుల భారం మోపకుండా వ్యాపారాలు నిర్వహించే భవనాలకు 0.30 శాతం మేర పను ్నలను పెంచినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ పావని యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా పలు అంశాలపై చర్చించి అవసరమైన తీర్మాణాలు చేశారు. ఈనెల 17న బక్రీద్ పండుగ ఉండటంతో మస్జీద్‌ల వద్ద తగిన ఏర్పాట్లు చేయడానికి రూ.1.20 లక్షలు, భూగర ్భడ్రైనేజీ మరమ్మత్తులకు కౌరూ.15 లక్షలు, బిటి రోడ్ల మరమ్మత్తులకు రూ.5 లక్షలు, హరితహారం మొక్కల రవాణాకు రూ.5 లక్షలు, మున్సిపల్ మడిగెల మరమ్మత్తులకు రూ.5 లక్షలు, మున్సిపల్‌లో పన్నుల పె ంపుపై పాలకవర్గం చర్చించి వాణిజ్య భవనాలకు సంబంధించి ప్రస్తుత ం వసూలు చేస్తున్న 0.15 శాతం పన్నులను 0.30 శాతం పెంచినట్లు తెలిపారు. ఘట్‌కేసర్ గ్రామపంచాయతీ ఉన్నప్పటి నుంచి ఇప్పటి వరకు గృహ, వాణిజ్య సముదాయాలకు ఒకే విధమైన పన్ను వసూలు చేస్తున్నారని తెలిపారు. పట్టణంలో హాస్టళ్లు, విద్యాసంస్థల, వ్యాపార సముదాయాలకు గృహలకు ఒకే విధంగా పన్నుల ఉన్నాయని వాణిజ్య అవసరాలకు వినియోగించే భవనాలకు 0.30 శాతం పెంచాలని కౌన్సిల్ తీర్మాణం ఆమోదించింది. నివాస గృహాల ప్రజలపై ఏలాంటి పన్నుల భారం వేయకుండా కమర్షియల్ భవన దారులకు పన్ను సవరించడం జరిగిందన్నారు. కాగా సమావేశంలో కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు వాణిజ్య భవనాల పన్నుల పెంపును వ్యతిరేకించారు. ఈసమావేశంలో మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌ఆలీ, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, నస్రీన్‌సుల్తానా, సల్లూరి నాగజ్యోతి, చిల్కూరి హేమలత, బర్ల శశికళ, కదుపొల్ల మల్లేష్, మేకల పద్మారావు, షేక్‌జహంగీర్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, ఎస్‌పిడిసిఎల్ ఏఇ సతీష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్న జడ్పిటిసి విశాల శ్రావణ్‌రెడ్డి

## ఇష్టపడి చదవండి..భవిష్యత్తు బంగారం చేసుకోండి
### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట, జూన్15, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి భవిష్యత్తు బంగారంల ఉంటుందని సమాజంలో తలెత్తుకుని బ్రతకగలుగుతారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో జడ్పిటిసి విశాల శ్రావణ్‌రెడ్డితో కలిసి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా విద్యాలయా లను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గతంలో మేము చదవుకునేటప్పుడు ఎలాంటి వసతలు లేనప్పటికీ కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి చదువుకునే వాళ్ల మని నేడు ప్రభుత్వం పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లాలో కొన్ని పాఠశాలలో పదవి తరగతిలో జీరో రిజల్ట్ రావడం సరికాదన్నారు. పాఠశాలల అభివృద్ధి చెందాలంటే ఒక్క ప్రభుత్వంతోనే కాకుండా అదికారులు రాజకీయ నాయకుల తోడ్పాటు ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడివో రవిచంద్ర కుమార్‌రెడ్డి, ఎంపిటిసి పసుల మల్లేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం బ్లాక్ కా ంగ్రెస్ అధ్యక్షుడు పట్లూరు జగదీశ్వర్ మండల బిసి సెల్ అధ్యక్షుడు రావుల పెంట య్య ముదిరాజ్ కాంగ్రెస్‌పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ ముది రా జ్ నాయకులు శ్రీధర్‌రెడ్డి సురేష్‌రెడ్డి అంజయ్య విద్యాశాఖ అధికారులు ఉపాధ్యా యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షేక్ పహాడి దర్గా గంధం ఉత్సవాలు



గంధం ఉత్సవాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లీం సోదరులు

**కొడంగల్, జూన్ 15ప్రభాతవార్త** కొడంగల్ పట్టణ శివారులోని షేక్ పహాడి దర్గా గంధం ఉత్సవాలను ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించారు. దర్గా గంధం ఉత్సవాల్లో భాగంగా శనివారం దర్గాలో దీపాలు వెలిగించి, తెల్లవారుజామున ఫజ్ర్ నమాజు, ఖురాన్ ఖానీ, ఫాతిహా పఠించారు. దర్గా కమిటి అద్యక్షులు షేక్ షబ్బీర్ అహ్మద్ బిన్ జుబెర్ ఖాద్రి అద్వర్యంలో గంధోత్సవం నిర వ్వహించారు. అంతకుముందు హజ్రత్ షేక్ బిన్ అమ్మద్ అస్రారుల్ హక్‌ఖాద్రీ ఉర్సును ప్రార్దన అనంతరం మౌలానా హఫీజ్ షేక్ సాహిబ్ ఫాజిల్ భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. ఖైరుల్ నామ్ సమక్షంలో జామియా నిజామియా సలాం పఠించారు. హజ్రత్ మౌలానా హఫీజ్ మక్కా మసీదు కొడంగల్ ఇమామ్, ఖతీబ్ ఖారీ ముహ్మద్ అబ్దుల్ కరీం, ఖలీఫా షేఖుల్ ఇస్లాం సయ్యద్, ముహమ్మద్ మదానీ మియాన్ అద్వర్యంలో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు. కార్యక్రమంలో గుల్బర్గాకు చెందిన జిలాని పాషా, యాద్గిర్‌కు చెందిన మొహమ్మద్ హుస్సేన్, మైనార్టీ నాయకులు ఎస్‌ఎం. గౌసన్, అసిఫ్‌ఖాన్, ఖైరాత్ అలీ ఖాద్రి, సయ్యద్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భడ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ




భూగర్భడ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి సుదర్శణ్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జూన్ 15, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత ్వం మంజూరు చేసిన ఆర్థిక సంఘం నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం మర్రిపల్లిగూడ గ్రామంలో శనివారం భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక కమీషన్-మండల పరిషత్ నిధులు రూ.2 లక్షలతో చేపట్టనున్న భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. నిధుల లేమితో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టలేక పోతున్నామని 15వ ఆర్థిక సంఘం నిధులు రావడంతో అవసరమైన చోట్ల పనులను ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కందుల సరళ, మండల ఏఈ పల్లా వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కాంటేకర్ సుదర్శణ్, మాజీ సర్పంచ్ చిలుగూరి మంగమ్మ, మాజీ ఎంపిటిసి కప్పరగళ్ల కరుణాకర్, మాజీ ఉపసర్పంచ్ మాయ నరేశ్, మాజీ వార్డుసభ్యురాలు మడ్డి లత, నాయకులు గొంగళ్ల బాలేశ్, మహేందర్, భాస్కర్‌గౌడ్, సాయి, చందు, ఈశ్వర్, మల్లేశ్, సంతోష్, గుండె నరేశ్, అజయ్‌యాదవ్, శివానాయక్, వీరారెడ్డి, సాయిలు, అశోక్‌గౌడ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సిఎం సహాయ నిధి

**కొడంగల్, జూన్ 15ప్రభాతవార్త** ఆర్థిక స్తోమత లేని పేదలకు కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం అందించేందుకు సీఎం సహాయ నిధి ఎంతో దోహద పడుతుందని కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ ఆనంద్‌రెడ్డి అన్నా రు. మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన బోయ తిప్పమ్మ హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.1,40,000 సీఎంఆర్‌ఎఫ్ (ఎల్ ఓసి) చెక్కును శనివారం కొడంగల్ పట్టణంలోని సీఎం రేవంత్‌రెడ్డి స్వగృ హంలో బోయ తిప్పమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సీఎం సహాయ నిధి పేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ తదితరులు ఉన్నారు.




సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందిస్తున్న పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ అనంద్‌రెడ్డి

